06-11-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - దేహీ-అభిమానులుగా అవ్వడంలోనే మీ రక్షణ ఉంది, మీరు శ్రీమతం అనుసారంగా ఆత్మిక సేవలో నిమగ్నమవ్వండి, తద్వారా దేహాభిమానము రూపీ శత్రువు దాడి చేయదు"

ప్రశ్న:- వికర్మల భారము శిరస్సుపై ఉంది, దాని గుర్తులు ఏమిటి? దానిని తేలిక చేసుకునే విధిని వినిపించండి?

జవాబు:- ఎప్పటివరకైతే వికర్మల భారము ఉంటుందో అప్పటివరకు జ్ఞాన ధారణ జరగదు. ఎటువంటి కర్మలు చేసి ఉన్నారంటే, అవి పదే-పదే విఘ్నాలను కలిగిస్తాయి, ముందుకు వెళ్ళనివ్వవు. ఈ భారము నుండి తేలికగా అయ్యేందుకు నిద్రను జయించే నిద్రాజీతులుగా అవ్వండి. రాత్రివేళ మేల్కొని బాబాను స్మృతి చేసినట్లయితే భారము తేలిక అవుతుంది.

పాట:- మాతా, ఓ మాతా...

ఓం శాంతి. ఇది జగదాంబ యొక్క మహిమ ఎందుకంటే ఇది కొత్త రచన. పూర్తిగా కొత్త రచన అయితే ఉండదు. పాతదాని నుండి కొత్తదిగా అవుతుంది. మృత్యులోకం నుండి అమరలోకంలోకి వెళ్ళాలి. ఇది జీవన-మరణానికి సంబంధించిన విషయము, అయితే మృత్యులోకంలో మరణించి అంతమైనా అవ్వాలి లేకపోతే జీవిస్తూ మరణించి అమరలోకంలోకైనా వెళ్ళాలి. జగత్తుకు తల్లి అనగా జగత్తును రచించేవారు. తండ్రి స్వర్గ రచయిత, వారు బ్రహ్మ ద్వారా రచనను రచిస్తారు అన్నది తథ్యము. తండ్రి అంటారు - నేను సూర్యవంశీ-చంద్రవంశీ రాజధానులను స్థాపన చేస్తాను. నేను రావాల్సింది సంగమములోనే. కల్పం యొక్క సంగమయుగంలో, ప్రతి సంగమయుగంలో వస్తాను అని వారంటారు. ఇది స్పష్టమైన వివరణ. మనుష్యులు కేవలం పొరపాటున పేరును మార్చేసారు. సర్వవ్యాపి జ్ఞానమేదైతే వినిపిస్తారో, అందులో ఈ విధంగా అడగాల్సి ఉంటుంది - ఇలా ఎవరు అన్నారు, ఎప్పుడు అన్నారు, ఎక్కడ రాయబడి ఉంది? అచ్ఛా, ఇలా చెప్పే గీతా భగవంతుడు ఎవరు? శ్రీకృష్ణుడైతే దేహధారి, వారు సర్వవ్యాపి కారు. శ్రీకృష్ణుని పేరు మారితే, విషయం తండ్రికి వర్తిస్తుంది అన్నది అర్థమవుతుంది. తండ్రి అయితే వారసత్వాన్ని ఇవ్వాలి. వారంటారు - సూర్యవంశీ-చంద్రవంశీ వారసత్వాన్ని ఇచ్చేందుకు నేను రాజయోగాన్ని నేర్పిస్తాను. లేకపోతే 21 జన్మల వారసత్వాన్ని వారికి ఎవరిచ్చారు? బ్రహ్మ ముఖము ద్వారా బ్రాహ్మణులను రచించారు అని రాయబడి కూడా ఉంది. మళ్ళీ బ్రాహ్మణులకు కూర్చుని సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానాన్ని వినిపిస్తారు. కావున జ్ఞానాన్ని ఇచ్చేవారు ఎవరైతే ఉంటారో, వారు అర్థం చేయించేందుకు తప్పకుండా చిత్రాలను కూడా తయారుచేస్తారు. వాస్తవానికి ఇందులో వ్రాయవలసిన-చదవవలసిన విషయమేదీ లేదు. కానీ దీనిని సహజంగా అర్థం చేయించేందుకు చిత్రాలు తయారుచేయబడి ఉన్నాయి. వీటి ద్వారా ఎంతో పని జరుగగలదు. కావున జగదాంబ యొక్క మహిమ కూడా ఉంది. వారిని శివశక్తి అని కూడా అంటారు. శక్తి ఎవరి నుండి లభిస్తుంది? వరల్డ్ ఆల్మైటీ (సర్వ శక్తివంతుడు) అయిన తండ్రి నుండి. 'వరల్డ్ ఆల్మైటీ అథారిటీ (సర్వ శక్తివంతుడు)' అన్న పదాన్ని కూడా మహిమలో చెప్పాల్సి ఉంటుంది. అథారిటీ అనగా ఏదైతే శాస్త్రాలు మొదలైనవాటి జ్ఞానముందో, వాటన్నింటి గురించి వారికి తెలుసు. అర్థం చేయించేటువంటి అథారిటీ ఉంది. బ్రహ్మ చేతిలో శాస్త్రాలను కూడా చూపిస్తారు మరియు బ్రహ్మ ముఖ కమలము ద్వారా అన్ని వేద-శాస్త్రాల రహస్యాన్ని అర్థం చేయిస్తారని అంటారు. అంటే అథారిటీ ఉన్నట్లే కదా. పిల్లలైన మీకు అన్ని వేద-శాస్త్రాల రహస్యాన్ని అర్థం చేయిస్తారు, ధర్మశాస్త్రము అని దేనిని అంటారో ప్రపంచానికి తెలియదు. 4 ధర్మాలు అని కూడా అంటారు. వాటిలోనూ ఒక ధర్మము ముఖ్యమైనది. అది పునాది వంటిది. మర్రి వృక్షం యొక్క ఉదాహరణను కూడా ఇవ్వడం జరుగుతుంది. దాని పునాది కుళ్ళిపోయింది. ఇకపోతే కొమ్మలు-రెమ్మలపైన నిలబడి ఉంది, ఇది ఒక ఉదాహరణ. ప్రపంచంలో వృక్షాలైతే ఎన్నో ఉన్నాయి. సత్యయుగంలో కూడా వృక్షాలైతే ఉంటాయి కదా. అయితే అక్కడ అడవులు ఉండవు, పుష్పాలతోటలు ఉంటాయి. పనికొచ్చే వస్తువుల కోసం అడవులు కూడా ఉంటాయి. కలప మొదలైనవైతే కావాలి కదా. అడవులలో కూడా పశుపక్ష్యాదులు ఎన్నో ఉంటాయి. కానీ అక్కడ అన్ని వస్తువులు మంచిగా, ఫలదాయకంగా ఉంటాయి. పశుపక్ష్యాదులు కూడా శోభనీయంగా ఉంటాయే కానీ అశుద్ధం చేసేవిగా ఉండవు. ఈ పశుపక్ష్యాదుల సౌందర్యము కూడా కావాలి కదా. సృష్టియే సతోప్రధానంగా ఉంది అన్నప్పుడు అన్ని వస్తువులూ సతోప్రధానంగా ఉంటాయి. స్వర్గము అంటే ఏమనుకున్నారు! మొట్టమొదటి ముఖ్యమైన విషయము - తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోవాలి. చిత్రాలు తయారవుతూ ఉంటాయి, వాటిపై కూడా - బ్రహ్మ ద్వారా స్థాపన, విష్ణువు ద్వారా పాలన... అని వ్రాయాలి. ఈ పదాలను మనుష్యులు అర్థం చేసుకోరు అందుకే విష్ణువు రెండు రూపాలైన లక్ష్మీ-నారాయణులు పాలన చేసేవారిగా

ఉంటారు. ఇది అర్థం చేసుకుంటారు. కోట్లల్లో ఏ ఒక్కరో అర్థం చేసుకుంటారు. మళ్ళీ ఈ విధంగా రాయబడి ఉంది - ఆశ్చర్యం కలిగేలా వింటారు, వినిపిస్తారు... అని. నంబరువారు పురుషార్థం అనుసారంగా తమ పదవిని పొందుతారు. ఎక్కడో అక్కడ ఈ విషయాలు రాయబడి ఉన్నాయి. భగవానువాచ అన్న పదము కూడా సరైనదే. భగవంతుని చరిత్ర తప్పుగా రాయబడితే ఇక శాస్త్రాలన్నీ ఖండితమైపోతాయి. తండ్రి రోజురోజుకూ మంచి-మంచి పాయింట్లను ఇస్తూ ఉంటారు అని చూడడం జరుగుతుంది. మొట్టమొదట - భగవంతుడు జ్ఞానసాగరుడు, మనుష్య సృష్టి యొక్క బీజరూపుడు అన్న నిశ్చయాన్ని ఏర్పరచాలి. చైతన్య బీజంలో దేనికి సంబంధించిన జ్ఞానం ఉంటుంది? తప్పకుండా వృక్షముదే ఉంటుంది. కావున తండ్రి వచ్చి బ్రహ్మా ద్వారా జ్ఞానాన్ని అర్థం చేయిస్తారు. బ్రహ్మాకుమారులు-కుమారీలు అన్న పేరు బాగుంది. ప్రజాపిత బ్రహ్మా యొక్క కుమారులు-కుమారీలు ఎంతోమంది ఉన్నారు. ఇందులో అంధ విశ్వాసం యొక్క విషయమేదీ లేదు. ఇది రచన కదా. మమ్మా-బాబా అని మరియు మీరు మాతా పితలు అని అందరూ అంటారు. జగదాంబ సరస్వతి బ్రహ్మా యొక్క పుత్రిక. వారు ప్రాక్టికల్ గా బి.కె. కల్పక్రితము కూడా బ్రహ్మా ద్వారా కొత్త సృష్టిని రచించారు, ఇప్పుడు మళ్ళీ తప్పకుండా బ్రహ్మా ద్వారానే రచన జరుగుతుంది. సృష్టి ఆదిమధ్యాంతాల రహస్యాన్ని బాబాయే అర్థం చేయిస్తారు. అందుకే వారిని నాలెడ్జ్ ఫుల్ అని అంటారు. బీజములో తప్పకుండా మొత్తం వృక్షానికి సంబంధించిన జ్ఞానముంటుంది. చైతన్య మనుష్య సృష్టి అనేది వారి యొక్క రచన. తండ్రి రాజయోగాన్ని కూడా నేర్పిస్తారు. పరమపిత పరమాత్మ బ్రహ్మా ద్వారా బ్రాహ్మణులకు కూర్చుని అర్థం చేయిస్తారు, ఆ బ్రాహ్మణులే మళ్ళీ దేవతలుగా అవుతారు. వినే సమయంలో అందరికీ ఎంతో ఆనందం కలుగుతుంది. కానీ దేహాభిమానం కారణంగా ధారణ జరగదు. ఇక్కడి నుండి బయటకు వెళ్ళగానే సమాప్తమైపోతుంది. అనేక రకాల దేహాభిమానం ఉంది. ఇందులో ఎంతో కష్టపడాలి.

తండ్రి అంటారు - నిద్రను జయించేవారిగా అవ్వండి, దేహాభిమానాన్ని వదలండి, దేహీ-అభిమానులుగా అవ్వండి. రాత్రివేళ మేల్కొని స్మృతి చేయాలి ఎందుకంటే మీ శిరస్సుపై జన్మ-జన్మాంతరాల వికర్మల భారము ఎంతగానో ఉంది, అది మిమ్మల్ని ధారణ చేయనివ్వదు. అటువంటి కర్మలు చేసి ఉన్నారు, దాని కారణంగానే దేహీ-అభిమానులుగా అవ్వరు. ఎన్నో గొప్పలు చెప్పుకుంటారు, మేము 75 శాతము స్మృతిలో ఉంటామని గొప్పగా చార్టు రాసి పంపిస్తారు. కానీ బాబా అంటారు - ఇది అసంభవము. అందరికన్నా ముందుకు వెళ్ళేవారు స్వయం అంటారు - ఎంతగా స్మృతి చేయాలని ప్రయత్నించినా కానీ మాయ మరపింపజేస్తుంది . సత్యమైన చార్టును వ్రాయాలి. బాబా కూడా చెప్తారు కదా, కావున పిల్లలు కూడా ఫాలో చేయాలి. ఫాలో చేయకపోతే చార్టును కూడా పంపించరు. పురుషార్థం కొరకు సమయం లభించింది. ఈ ధారణ అంత సులువైనదేమీ కాదు. ఇందులో అలసిపోకూడదు. కొందరు అర్థం చేసుకోవడానికి సమయం తీసుకుంటారు, ఈ రోజు కాకపోతే రేపు అర్థం చేసుకుంటారు. బాబా చెప్పారు - ఎవరైతే దేవీ-దేవతా ధర్మానికి చెందినవారై ఉంటారో, ఇతర ధర్మాలలోకి కన్వర్ట్ అయి ఉంటారో, వారు వస్తారు. ఒకానొక రోజు ఆఫ్రికన్స్ మొదలైనవారికి కూడా కాన్ఫరెన్స్ జరుగుతుంది. వారు భారత ఖండంలోకి వస్తూ ఉంటారు. ఇంతకుముందు ఎప్పుడూ వచ్చేవారు కాదు. ఇప్పుడు పెద్ద-పెద్దవారందరూ వస్తూ ఉంటారు. జర్మనీ ప్రిన్స్ మొదలైనవారందరూ ఎప్పుడూ బయటకు వెళ్ళేవారు కాదు. నేపాల్ రాజు ఎవరైతే ఉండేవారో, వారు ఎప్పుడూ రైలును చూడలేదు, తమ హద్దును దాటి ఎక్కడికీ వెళ్ళే ఆజ్ఞ లేదు, పోప్ ఎప్పుడూ బయటకు వెళ్ళలేదు, ఇప్పుడు వచ్చారు. అందరూ అయితే వస్తారు ఎందుకంటే ఈ భారత్ అన్ని ధర్మాల వారికి అత్యంత గొప్ప తీర్థ స్థానము, అందుకే ఈ ప్రచారము ఎంతో జోరుగా వెలువడుతుంది. మీరు అన్ని ధర్మాల వారికి తెలియజేయాలి, ఆహ్వానము ఇవ్వాలి. దేవీ-దేవతా ధర్మం వారు ఎవరైతే కన్వర్ట్ అయిపోయారో, వారే మళ్ళీ జ్ఞానాన్ని తీసుకుంటారు, ఇందులో వివేకం కావాలి. ఒకవేళ అర్థం చేసుకున్నట్లయితే శంఖ ధ్వనిని తప్పకుండా చేస్తారు. మనం బ్రాహ్మణులము కదా, మనము గీతనే వినిపించాలి. ఇది చాలా సహజము. అనంతమైన తండ్రి స్వర్గ రచయిత. వారి నుండి వారసత్వాన్ని పొందడం మన హక్కు, తమ పుట్టినిల్లు (ముక్తిధామము) లోకి వెళ్ళే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ముక్తి-జీవన్ముక్తుల హక్కు ఉంది. జీవన్ముక్తి అందరికీ లభించనున్నది. జీవనబంధనము నుండి ముక్తులై శాంతిలోకి వెళ్తారు, మళ్ళీ ఎప్పుడైతే తిరిగివస్తారో అప్పుడు జీవన్ముక్తులుగా ఉంటారు. కానీ అందరికీ సత్యయుగంలోని జీవన్ముక్తి లభించదు. సత్యయుగంలో జీవన్ముక్తిలో ఉన్నది దేవీ-దేవతలు. తర్వాత ఎవరైతే వస్తారో, వారు తక్కువ సుఖాన్ని, తక్కువ దుఃఖాన్ని పొందుతారు. ఇవి లెక్కాచారాలు. అందరికన్నా నిరుపేదగా భారత్ యే అయ్యింది, భారత్ అన్నింటికన్నా ఉన్నతంగా ఉండేది. తండ్రి కూడా అంటారు - ఈ దేవీ-దేవతా ధర్మం ఎంతో సుఖాన్ని ఇచ్చేటువంటిది. ఇది తయారై తయారుచేయబడి ఉంది, అందరూ తమ-తమ సమయానికి తమ-తమ పాత్రలను అభినయిస్తారు. స్వర్గ స్థాపకుడైన తండ్రే స్వర్గ స్థాపనను చేస్తారు, ఇంకెవ్వరూ చేయలేరు. క్రైస్టుకు 3 వేల సంవత్సరాల క్రితం తప్పకుండా స్వర్గముండేది, కొత్త ప్రపంచముండేది అని అంటారు. క్రైస్టు అక్కడికి ఏమైనా వస్తారా. వారు తమ

సమయానికే వస్తారు. మళ్ళీ వారు తమ పాత్రను రిపీట్ చేయాలి. ఇవన్నీ బుద్ధిలో కూర్చున్నట్లయితే శ్రీమతంపై నడవగలరు. అందరి బుద్ధి ఒకేలా లేదు. శ్రీమతంపై నడిచేందుకు ధైర్యం కావాలి. ఆపై శివబాబా, మీరు ఏది తినిపిస్తారో, ఏది ధరింపజేస్తారో... అది బ్రహ్మా మరియు జగదాంబ ద్వారా జరుగుతుంది. బ్రహ్మా ద్వారానే అన్నీ చేస్తారు కదా. కావున ఇరువురూ కంబైండ్ గా ఉన్నారు. బ్రహ్మా ద్వారానే కర్తవ్యం చేస్తారు. శరీరాలైతే రెండూ కలిసి లేవు. కొన్ని కంబైండ్ శరీరాలను కూడా బాబా చూసారు. ఇరువురి ఆత్మలైతే వేర్వేరుగా ఉంటాయి. వీరిలోకి బాబా ప్రవేశిస్తారు, వారు జ్ఞానసాగరుడు. మరి జ్ఞానాన్ని ఎవరి ద్వారా ఇవ్వాలి? శ్రీకృష్ణుని చిత్రమైతే వేరు. ఇక్కడైతే బ్రహ్మా కావాలి. ప్రాక్టికల్ గా బ్రహ్మాకుమారులు-కుమారీలు ఎంతమంది ఉన్నారు, ఇది అంధ విశ్వాసమేమీ కాదు. దత్తత తీసుకోబడ్డ పిల్లలను భగవంతుడు చదివిస్తారు. కల్పక్రితం ఎవరైతే దత్తత తీసుకోబడ్డారో, వారే ఇప్పుడు దత్తత తీసుకోబడతారు. మేము బి. కె. లము అని బయట ఆఫీసులోనైతే ఎవరూ అనరు. ఇది గుప్తము. అందరూ శివబాబా సంతానమే. ఇకపోతే కొత్త సృష్టి రచనను రచించవలసి ఉంటుంది. పాతదానిని కొత్తగా తయారుచేస్తారు. ఆత్మలో మాలిన్యం కలవడంతో పాతగా అయిపోతుంది. బంగారంలో మాలిన్యం కలిస్తే, అది అసత్యమైనదిగా అయిపోతుంది. ఆత్మ అసత్యంగా అయితే, శరీరము కూడా అసత్యమైనదిగా అయిపోతుంది, మళ్ళీ అది సత్యంగా ఎలా అవ్వాలి? కల్తీ వస్తువులను పవిత్రంగా చేయడానికి అగ్నిలో వేస్తారు. కావున ఎంత పెద్ద వినాశనం జరుగుతుంది. ఈ పండుగలు మొదలైనవన్నీ కూడా భారత్ కు చెందినవే. ఇవి ఎవరివి మరియు ఎప్పటివి, ఇది ఎవరికీ తెలియదు. జ్ఞానాన్ని చాలా తక్కువమంది చేపట్టగలరు. చివరిలో ఏదో రాజ్యం లభిస్తే దానితో లాభమేముంది? చాలా తక్కువ సుఖము లభించినట్లు కదా. దుఃఖమైతే నెమ్మది-నెమ్మదిగా ప్రారంభమవుతుంది అందుకే మంచి రీతిలో పురుషార్థం చేయాలి. ఎంతోమంది కొత్త పిల్లలు చురుకుగా అయిపోయారు. పాతవారు అటెన్షన్ పెట్టరు. దేహాభిమానం ఎంతగానో ఉంది, సేవ చేసేవారే హృదయాన్ని అధిరోహిస్తారు. లోపల ఒకటి, బయట ఇంకొకటి అని అంటారు కదా. మంచి-మంచి పిల్లలను బాబా లోపల నుండి ప్రేమిస్తారు. కొందరు బయటకు మంచిగా, లోపల చెడుగా ఉంటారు. కొందరు సేవ చేయరు, అంధులకు చేతికర్రగా అవ్వరు. ఇప్పుడు ఇది జీవన-మరణాల ప్రశ్న. అమరపురిలో ఉన్నత పదవిని పొందాలి. ఎవరెవరు కల్పక్రితము పురుషార్థం చేసి ఉన్నత పదవిని పొందారు అనేది తెలుస్తుంది. అదంతా కనిపిస్తుంది. ఎంతెంతగా దేహీ-అభిమానులుగా అవుతారో, అంతగా సురక్షితంగా నడుస్తూ ఉంటారు. దేహాభిమానం ఓడిస్తుంది. శ్రీమతం ఆధారంగా ఎంత ఆత్మిక సేవలో ముందుకు వెళ్ళగలిగితే, అంత మంచిది. బాబా అందరికీ అర్థం చేయిస్తారు. చిత్రాలపై అర్థం చేయించడం చాలా సహజము. అందరూ బ్రహ్మాకుమారులు-కుమారీలే, ఆ శివబాబా పెద్ద తండ్రి. మళ్ళీ కొత్త సృష్టిని రచిస్తారు. మనుష్యుల నుండి దేవతలుగా... అని పాడుతారు కూడా. సిక్కు ధర్మం వారు కూడా ఆ భగవంతుడిని మహిమ చేస్తారు, గురునానక్ ఉపయోగించిన పదాలు చాలా బాగున్నాయి. స్వామిని జపించినట్లయితే సుఖము లభిస్తుంది. ఇది సారము. సత్యమైన స్వామిని స్మృతి చేసినట్లయితే సుఖాన్ని పొందుతారు అనగా వారసత్వం లభిస్తుంది. ఏక్ ఓంకార్... అనైతే నమ్ముతారు. ఆత్మను మృత్యువు కబళించలేదు. ఆత్మ మురికిగా అవుతుంది, అయితే ఆత్మ వినాశనమవ్వదు అందుకే అకాల మూర్త్ అని అంటారు. తండ్రి అర్థం చేయిస్తారు - నేను అకాలమూర్త్ ను కావున ఆత్మలు కూడా అవినాశీ. కానీ ఆత్మ పునర్జన్మలలోకి వస్తుంది. నేను ఏకరసంగా ఉంటాను. నేను జ్ఞానసాగరుడను, రూపము మరియు సుగంధము కలవాడిని అని స్పష్టంగా చెప్తారు. కావున ఈ విషయాలను అర్థం చేసుకుని అర్థం చేయించాలి. అంధులకు చేతికర్రగా అవ్వాలి. ప్రాణదానాన్ని ఇవ్వాలి. మళ్ళీ ఎప్పుడూ అకాల మరణాలు సంభవించవు. మీరు కాలుడిపై విజయాన్ని పొందుతారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శ్రీమతం అనుసారంగా ఆత్మిక సేవను చేయాలి. అంధులకు చేతి కర్రగా అవ్వాలి. శంఖధ్వని తప్పకుండా చేయాలి.

2. దేహీ-అభిమానులుగా అయ్యేందుకు స్మృతి చార్టును పెట్టాలి. రాత్రివేళలో మేల్కొని విశేషంగా స్మృతి చేయాలి. స్మృతి విషయంలో అలసిపోకూడదు.

వరదానము:- సదా తమ శ్రేష్ఠమైన గౌరవంలో ఉంటూ ఇబ్బందులను తొలగించే మాస్టర్ సర్వ శక్తివాన్ భవ

మేము మా శ్రేష్ఠమైన గౌరవంలో ఉండే, ఇతరుల ఇబ్బందులను కూడా తొలగించే మాస్టర్

సర్వశక్తివంతులము. బలహీనులము కాము. శ్రేష్ఠ గౌరవం యొక్క సింహాసనాధికారులము. ఎవరైతే అకాల సింహాసనాధికారులుగా ఉంటారో, తండ్రి హృదయ సింహాసనం యొక్క శ్రేష్ఠ గౌరవంలో ఉంటారో, వారు స్వప్నంలో కూడా ఎప్పుడూ వ్యాకులత చెందలేరు. ఎవరు ఎంతగా ఇబ్బంది పెట్టినా కానీ వారు తమ శ్రేష్ఠమైన గౌరవంలో ఉంటారు.

స్లోగన్:- సదా తమ స్వమానంలో ఉన్నట్లయితే సర్వుల గౌరవము లభిస్తూ ఉంటుంది.